# అందరి చూపు.. బిఆర్ఎస్ వైపే

- సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష
- పేదల సంక్షేమానికి బిఆర్ఎస్ మ్యాని ఫెస్టోలో అనేక సంక్షేమ పథకాలు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై
- కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 60 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేగా



**బూర్గంపాడు, నవంబర్28(కెరటం ప్రతినిధి)**

అందరి చూపు... బిఆర్ఎస్ వైపే ఉందని, సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని, పేదల సంక్షేమానికి బిఆర్ఎస్ మ్యానిఫెస్టోలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 60 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు గులాబీ జెండా అండగా ఉంటుందన్నారు. సామాన్యులకు మేలు జరిగే విధంగా సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. రాష్ట్రం ప్రజా సంక్షేమ దిశగా ప్రయాణిస్తుంది అన్నారు. రాష్ట్రంలో ఆసరా పెన్షన్ అర్హులైన మహిళలకు స్వాభాగ్య లక్ష్మి పథకం కింద 3000 అందిస్తారని తెలిపారు. పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రైతు బీమా రైతు బంధు వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్‌తో పాటు వ్యవసాయాన్ని పండుగ మారింది పంట దిగుబడులు పెరిగాయి అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన అన్నారు.






## ముస్లింల సంక్షేమం కోసం పాటుపడే

# ఏకైక పార్టీ బీఆర్ఎస్

**యువతను కండువా కప్పి ఆహ్వానించిన మడత వెంకట్ గౌడ్..**

**ఇల్లందు,నవంబర్28(కెరటం ప్రతినిధి)**



ముస్లింల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని ముస్లిం సోదరులు అన్నారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. మంగళవారం పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ కుల పెద్దలు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సెక్యులర్ నాయకుడని,ముస్లింలలో విద్యను విప్లవాత్మకమైన మార్పును తెచ్చేందుకు కేసీఆర్ రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలలను నెలకొల్పారని వివరించారు. లక్షన్నర మంది ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు 11 మైనార్టీ గురుకుల పాఠశాలలే ఉండేవని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 253 మైనార్టీ గురుకుల పాఠశాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఒక విద్యార్థి మీద సంవత్సరానికి లక్ష 15 వేల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు.మసీదులో ఉండే మౌలాలకి, ఇమామ్లకు నెల నెల గౌరవ వేతనంగా 5000 రూపాయల అందిస్తుం దన్నారు. పేద ముస్లిం మహిళలకు షాదీ ముబారక్ స్కీం ద్వారా లక్ష 116 లను అందిస్తుందన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ కృషితో ముస్లింలకు గోవింద్ సెంటర్ వద్ద షాదీ ఖానా ఏర్పాటుకు స్థలంతో పాటు భవనాన్ని సైతం మంజూరు చేశారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ,ముస్లిం మత పెద్దలు సలావుద్దీన్, బిక్కన్, కౌన్సిలర్ ఆజాం, మైనార్టీ పట్టణ కన్వీనర్ అబ్దుల్ నబీ, నయుం, ఘాజి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దుమ్ముదులిపిన కొల్లు పద్మ

- మొదటి రోజు నుంచి ఆఖరి రోజు వరకు శ్రమించిన కుటుంబ సభ్యులు
- ఈవీఎంలు చూపిస్తూ ఓటు ఎలా వేయాలో అవగాహన
- కారు గుర్తుకే ఓటేస్తామని భరోసానిచ్చిన శ్రీనగర్, అశోక్ నగర్ పంచాయతీల వాసులు







**లక్ష్మీదేవిపల్లి, నవంబర్28(కెరటం ప్రతినిధి)**

ఎంతో రసవత్తరంగా సాగుతున్న ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రెండో ప్రధాన ఘట్టమైన ప్రచార పర్వం మంగళవారంతో ముగిసింది. హోరాహోరీగా సాగిన ఈ ప్రచారంలో మొదటి రోజు నుంచి ఆఖరు రోజు వరకు ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ కుటుంబ సభ్యులు దుమ్ముధులిపారు. శ్రీనగర్ పంచాయతీలో కొల్లు పద్మ దంపతులు వారి బాటలోనే వారి కుటుంబ సభ్యులు అశోక్ నగర్ పంచాయతీలో కుమారులు కొల్లు సంపత్ కుమార్, సంతోష్ కుమార్ కోడల్లు కలిసి ఈవీఎంలు చూపిస్తూ ఓటు ఎలా వేయాలో ఏ నెంబర్‌పై వేయాలో అవగాహన కల్పిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. రెండో నెంబర్ పై వనమా ఫొటో కారు గుర్తు ఉంటుందని, నిదానంగా చూసి రెండో నెంబర్‌పై బటన్ నొక్కాలని చెబుతూ ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కారు గుర్తుకే ఓటు ఎందుకు వేయాలో కూడా వివరిస్తూ మహిళలకు సౌబాగ్యలక్ష్మి ద్వారా ప్రతి నెల మూడు వేల రూపాయలు రావాలంటే, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం రావాలంటే, నాలుగు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ రావాలంటే, రెండు వేల రూపాయల ఆసరా ఫెంక్షన్ అయిదు వేలు కావాలంటే, దివ్యంగుల ఫెంక్షన్ ఆరు వేల రూపాయలు రావాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. మూడోసారి ముచ్చటగా సీఎం కేసీఆర్‌ని అయిదో సారి వనమాని ఎమ్మెల్యేగా గెలవాలన్నా కారు గుర్తుకే ఓటు వేయాలని కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు అందరినీ శిరసువంచి నమస్కరించి కోరుతూ కారు గుర్తుకే మన ఓటు గుర్తు గుర్తుంచుకో కారు గుర్తుంచుకో అంటూ ప్రచారం చేశారు. మహిళలు అందరూ కలిసి మాట్లాడుతూ వనమా గెలుపు కోసం ఉదయం లేచిన దగ్గర్నుంచి ప్రతి క్షణం కష్టపడుతున్న కొల్లు పద్మకి పూలు చల్లుతూ వనమాని తప్పకుండా గెలిపిస్తామని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రమ, రజిని, రాధిక, చిట్టెమ్మ,నరసింహారావు, శిరీష, రేఖ, ప్రసాద్,మున్న, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.